# ఎక్సైజు విధానంపై 2/89

# నాయకుల ఆవేదన

మారేడుమిల్లి, ఫిబ్రవరి 1 (న్యూస్‌టుడే): ఏజెన్సీలో మార్చిన ఎక్సైజు విధానం వల్ల గిరిజనుల బ్రతుకులు మరింత అష్టకష్టాలులో పడ్డాయని, సారా చౌకగా లభ్యమవడంవల్ల ఎక్కువగా త్రాగడంతో ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారని, ఇప్పటికే "అతి సారా" వల్ల ఏజెన్సీలో చాలామంది చనిపోయారని, ఇదే విధానం కొనసాగితే వారి బ్రతుకులు మరింత అధోగతిపాలవుతాయని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ అధ్యక్షుడు శ్రీ చిన్నం జోగారావు, మారేడుమిల్లి మండల అధ్యక్షుడు శ్రీ కె.పి.శాంతిరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్సైజు అధికార్ల దృష్టికి ఈ విషయం ఎన్నిసార్లు తీసుకువెళ్ళినా ఇప్పటివరకు పట్టించుకోలేదని, ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు అన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఏజెన్సీలో ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా నిరుపయోగమేనని వారు అభిప్రాయపడ్డారు.